RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY


తెలుగు దిన పత్రిక...

మంగళవారం, 13 జనవరి 2026 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 03 | సంచిక 63

**మంచిమాట**

దేవాలయాలలో విగ్రహాలలోకాక
నిరుపేదలలో బలహీనులలో
ఆపన్నులలో భగవంతుడిని
దర్శించేవారంటేనే దేవుడికి ఇష్టం.
సాటిమనిషికి సాయం చేయనివాడు
భగవంతుడిని బంగారుపూలతో
పూజించినా వ్యర్థమే.

# దివ్యాంగులను పెళ్లి చేసుకుంటే ఆర్థిక సాయం చేస్తాం



**హైదరాబాద్ :**దివ్యాంగులకు మానవీయకోణంలో సహకారం అందిస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి రూ. 50 కోట్లతో దివ్యాంగులకు పరికరాలు అందించామని తెలిపారు. ప్రజాభవన్ లో బాల భరోసా పద కాన్ని ప్రారంభించారు. కుటుంబసభ్యులను ఆదరించినట్లు దివ్యాంగులను చూస్తున్నామని, ప్రభుత్వం వారి కోసం ఉందని చెప్పడానికే ఈ కార్యక్రమమే ఉదాహరణ అని అన్నారు. దివ్యాంగులను దివ్యాంగులు పెళ్లి చేసుకుంటే రూ.2 లక్షల ఆర్థిక సాయం చేస్తామని, దివ్యాంగులను ఇతరులు పెళ్లి చేసుకున్నా ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం ఇస్తామని హామీ ఇచ్చారు. క్రీడల్లో రాణించిన దివ్యాంగులకు ఉద్యోగాలు ఇస్తామని, ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించుకుని దివ్యాం గులు ఎదగాలని తెలిపారు. ఈ ప్రాంతంలో దివ్యాంగులకు స్ఫూర్తి జైపాల్‌రెడ్డి అని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15 శాతం కోత విధిస్తాం : ట్రాన్స్‌జెండర్స్‌కు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని సీఎం గుర్తు చేశారు. కార్పొరేషన్‌లో కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్ జెండర్‌ని నామినేట్ చేయాలని, మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్ జెండర్‌ని నామినేట్ చేయాలని కోరారు. ట్రాన్స్ జెండర్ సమస్యలను వాళ్లే చెప్పుకునే అవకాశం ఇవ్వాలని, ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట ప్రభు త్వం నిర్ణయించిందని తెలిపారు. తల్లిదండ్రుడును నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15 శాతం కోత విధిస్తా మని స్పష్టం చేశారు. బడ్జెట్ సమావేశాల్లో బిల్లు తీసుకొస్తు_న్నామని అన్నారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసేవారిని మనమే దారిలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులపై బాధ్యత లేనివారికి సమాజంపై ఏం బాధ్యత ఉంటుందని ప్రశ్నిం చారు.ప్రభుత్వానికి ధర్మగంట ఉంటుంది – ఎవరు కొట్టినా వింటాం : రాష్ట్రంలో ఉన్న ప్రతిఒక్కరికీ వైద్యం అందించాలనేదే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్న రేవంత్ రెడ్డి తెలంగాణ సమాజం స్వేచ్ఛను, సమాజిక న్యాయం, సమాన అవకాశాన్ని కోరుకుంటుందని అన్నారు. 100 ఏళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కులగణన జరిగిందని గుర్తు చేశారు. కులాల జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలని, తమ ఒత్తిడితోనే కేంద్రం కులగణన చేస్తుందని తెలిపారు. ఈ ప్రభుత్వానికి ధర్మగంట ఉంటుందని, ఎవరు కొట్టినా వింటానని వెల్లడించారు. ఎక్కడికి వెళ్తే సమస్యలు పరిష్కారమవుతాయో ప్రజలకు తెలుసునని, సమస్యలు పరిష్కరించే వ్యవస్థలను నిర్మించామని వివరించారు.

# అందుకే ఉపాధి హామీ పథకం పేరు మార్పు



**హైదరాబాద్, జనవరి 12:** ఉపాధి హామీ పథకాన్ని తీసేశారంటూ బీజేపీపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో గతంలో చాలా అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఒక సంవత్సరం ఒకచోట గుంతలు తవ్వితే మరుసటి ఏడాదీ అదే ప్రాంతంలో తవ్వేవారని విమర్శించారు. దేశంలో అనేక మార్పులు, సంస్కరణలు చేస్తున్నామని.. మార్పులకు అనుగుణంగానే ఉపాధి హామీ పథకం పేరును మార్చామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.మన్రేగా పథకం.. ఇకపై వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ(వీబీ–జీ రామ్ జీ) పేరుతో కొనసాగనుందని కిషన్ రెడ్డి తెలిపారు. వీబీ–జీ రామ్ జీ ద్వారా గోడౌన్‌లు నిర్మించాలని నిర్ణయించామని ఆయన వెల్లడించారు. అలాగే వ్యవసాయ రంగానికి దీనిని అనుసంధానం చేస్తామని కూడా మంత్రి వివరించారు. పని ఇవ్వలేని పరిస్థితుల్లోనూ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'ఇది కేవలం గుంతలు తవ్వే పథకం కాదు.. దేశాన్ని అభివృద్ధి చేసే పథకం' అని కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు.గ్రామ పంచాయతీలకు అమలు అధికారం కల్పించామని, పని దినాలను 100 నుంచి 125కు పెంచామన్నారు మంత్రి. రాష్ట్రాలకు అదనపు నిధులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు. దివ్యాంగులు, వృద్ధులకు కూడా ఉపాధి హామీ కార్డులు ఇస్తామని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు.


# పోలవరం-నల్లమల సాగర్ వివాదం

## -సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ ఉపసంహరించుకున్న తెలంగాణ



**ఢిల్లీ:**సుప్రీంకోర్టులో పోలవరం–నల్లమల సాగర్ ప్రాజెక్టుపై దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. దీంతో పిటిషన్ డిస్పోజ్ ఆఫ్ చేసినట్లుగా ప్రధాన న్యాయమూర్తి ప్రకటించారు. అంతకుముందు నల్లమల సాగర్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో విచారణ ప్రారంభం కాగా, తెలంగాణ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. తెలంగాణ దాఖలు చేసిన రిట్ పిటిషన్ వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదని న్యాయస్థానం సూచించింది. సూట్ దాఖలు చేస్తే గోదావరి నది పరీవాహక రాష్ట్రాల అభిప్రాయాలు పరిగణనలోకి వస్తాయని ధర్మాసనం పేర్కొంది. ఇంకా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల వాదనలు కూడా వినాల్సి ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.మా వాదనలు వినిపించాం : ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం నిర్మాణం చేయాలనుకుంటున్న ప్రాజెక్టుపై తమ అభ్యంతరాలతో రిట్ పిటిషన్ వేసినట్లు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్? కుమార్? రెడ్డి దిల్లీలో మీడియాతో తెలిపారు. ఆర్టికల్ 131 రూపంలో రావాలని సీజేఐ సూచించారన్న మంత్రి ఉత్తమ్, సివిల్ సూట్ రూపంలో మళ్లీ రావాలని న్యాయస్థానం చెప్పిందన్నారు. సీజేఐ సూచన మేరకు పిటిషన్ ఉపసంహరించుకున్నట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున తమ వాదనలు బలంగా వినిపించినట్లు తెలిపారు. గత సోమవారం కూడా విచారణ జరిగిందని, తెలంగాణ ప్రభుత్వం తరఫున తమ వాదనలు వినిపించినట్లు చెప్పారు. గత సోమవారం ఇచ్చిన వాదనలకు అదనంగా ఇవాళ మరికొన్ని వాదనలు వినిపించామని అన్నారు. కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ఇందులో ముఖ్యమైన అంశమని ఆయన పేర్కొన్నారు.పోలవరం–నల్లమల సాగర్ వివాదం – సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ ఉపసంహరించుకున్న తెలంగాణ "సివిల్ సూట్ రూపంలో మళ్లీ రావాలని సీజేఐ సూచించారు. వారి సూచన మేరకు రిట్ పిటిషన్ ఉపసంహరించుకున్నాం. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మా వాదనలు వినిపించాం. కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ముఖ్యమైన అంశం. ఏపీ ప్రభుత్వ ఉల్లంఘనలను సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చాం. స్టాప్ వర్క్ ఆర్డర్‌ను అమలు చేయట్లేదని కూడా కోర్టుకు చెప్పాం" –ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి

# నగరంలో ఈ ఏడాది మొదటి వర్షం



**హైదరాబాద్:** హైదరాబాద్‌లో చలి చంపే స్తుంది. గత కొన్ని రోజులుగా కనిష్ట ఉష్ణోగ్ర తలు నమోదవుతు న్నాయి. చలి తీవ్రతో ప్రజ లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉద యం పూట రహదారులపై విజిబిలిటీ తగ్గిపో తోంది. చలి, పొగమంచు కారణంగా.. రోజు వారీ పనుల కోసమే ఉదయం బయటికి వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితులు మరికొన్ని రోజులు కొనసాగు తాయని.భారత వాతావరణ శాఖ అంచ నా వేసింది.అయితే జనవరి 14, బుధవారం నాడు హైదరాబాద్‌లో 2026 సంవత్సరంలో తొలిసారిగా వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వెదర్ రిపోర్ట్ అందుతుంది. తెలంగాణ వెదర్ మ్యాన్. ఖచ్చితమైన వాతావరణ అంచనా లకు పేరుగాంచిన టి. బాలాజీ తన ఎక్స్ హ్యాండిలేటెస్ట్ అప్ డేట్స్ పంచుకున్నాడు.

# రిజిస్ట్రేషన్ శాఖలో విప్లవాత్మక మార్పులు




**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్రంలో స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ల శాఖ రూపురేఖలు త్వరలో పూర్తిగా మారిపోనున్నాయి. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అత్యంత పారదర్శకంగా మరియు అవినీతికి తావులేకుండా సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ కార్యాలయాలను తలపించేలా 'సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను' నిర్మిస్తున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.దశల వారీగా అత్యాధునిక భవనాలు ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణంలో రిజిస్ట్రేషన్ సేవలు అందించేందుకు ప్రభుత్వం మూడు దశల్లో ఈ భవనాలను నిర్మించనుంది. మొదటి దశలో హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో, రెండో దశలో జిల్లా కేంద్రాల్లో, ఆ తర్వాత నియోజకవర్గ కేంద్రాల్లో ఈ సమీకృత భవనాలు అందుబాటులోకి రానున్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లిలో సోమవారం మంత్రి గారు ఈ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లోని 39 కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి ఈ భవనాలను నిర్మిస్తున్నారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడకుండా బిల్డర్ల సహకారంతో వీటిని నిర్మిస్తుండడం గమనార్హం.ప్రజా సౌకర్యాలే ప్రాధాన్యం ఈ నూతన భవనాల్లో కేవలం అధికారులు మాత్రమే కాకుండా, కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజల కోసం అన్ని రకాల వసతులు ఉంటాయి. ముఖ్యంగా మహిళలకు, పసిపిల్లల తల్లులకు ప్రత్యేక సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. వచ్చే ఏడాది జూన్ 2 నాటికి గచ్చిబౌలిలోని తొలి సమీకృత భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రిజిస్ట్రేషన్ శాఖను కేవలం ఆదాయం ఇచ్చే విభాగంగా కాకుండా, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే కేంద్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి స్పష్టం చేశారు.

# కాంగ్రెస్‌ను పండపెట్టి తొక్కి గెలుస్తాం



**మహబూబ్‌నగర్ :** బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధిని చూస్తావుంటే తనకు కడుపు నిండిన భావన కలిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇవాళ మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ఎస్ సర్పంచులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా ఏం చేశారని ప్రశ్నించారు.నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల ఉమ్మడి నాయకులంతా కలిసి ఇవాళ ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడాన్ని మెచ్చుకున్నారు. 'దాదాపు నాలుగైదు కిలోమీటర్లు ర్యాలీ తీశారు. నాకు ఆ ర్యాలీని చూస్తావుంటే 2028 ఎలక్షన్ అయిపోయింది.. మనం గెలిచినాము.. కేసీఆర్ గారు మళ్లీ ముఖ్యమంత్రి అయినారు అన్నట్లుగా అనిపించింది' అన్నారు. ఆరేడు వేల మోటార్ సైకిళ్లతోటి బ్రహ్మాండంగా ర్యాలీ తీసింద్రని పార్టీ శ్రేణులను ప్రశంసించారు.కేటీఆర్ ఇంకా ఏమన్నారంటే.. 'ర్యాలీగా వస్తుంటే శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ హయాంలో మనం నిర్మించిన ఒక్కో ప్రభుత్వ భవనాన్ని చూపిస్తూ వచ్చాడు. అవన్నీ చూస్తే నాకు కడుపు నిండినట్లు అయ్యింది. మహబూబ్‌నగర్ పట్టణం ఒకప్పుడు ఎట్లుండే, ఇప్పుడు ఎట్లున్నదో మీరందరూ చూస్తా ఉన్నారు. ఒక్క మహబూబ్‌నగరే కాదు నారాయణపేటగానీ, జడ్చర్ల అభివృద్ధిగానీ, రహదారుల విస్తరణగానీ, ఫ్లైవోర్లుగానీ, రహదారుల వెంట వీధి వ్యాపారుల కోసం కట్టిన స్ట్రీట్ వెండింగ్ జోన్‌లుగానీ నాడు మనం చేసిన అభివృద్ధికి నిదర్శనం' అన్నారు.


# రైతన్నలు యూరియా తగ్గించి న్యాచురల్ ఫార్మింగ్ వైపు మళ్లాలి



**ఖమ్మం జిల్లా , జనవరి 12 :** పంటలకు యూరియా వాడటం వల్లే నష్టం కలుగుతోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానిం చారు. యూరియా వాడకం క్రమంగా తగ్గించాలని సూచించారు. అన్నదాతలకు పెట్టుబడి ఖర్చు తగ్గాలని, ఆదాయం పెరగాలని పేర్కొన్నారు. (సోమవారం) రఘునాథపాలెం మండలం చింతగుత్తిలో డ్రోన్ స్ప్రేను మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. పురుగులమందులకు వ్యతిరేకం.తాను పురుగులమందులకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు మంత్రి తుమ్మల. పంటకు కొట్టాల్సిన దానికంటే ఎక్కువ పురుగులమందు కొట్టి భూమాతను చంపేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాచురల్ ఫార్మింగే ఉత్తమమని.. దీనిపై రైతన్నలు దృష్టిసారించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పురుగులమందుల డూప్లికేట్ కంపెనీలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. పంటలకు ఎక్కడ, ఏ తెగులు ఉందని శాటిలైట్ ద్వారా సమీక్షించి రైతుకు చెప్పాలని అనుకుంటున్నామని తెలిపారు. దానికి కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకుంటున్నామని వెల్లడించారు.డ్రోన్ల మీద అవగాహన కల్పించాలి. అన్నదాతలందరికీ అధికారులు డ్రోన్ల మీద అవగాహన కల్పించాలని సూచించారు. తాను పంటలకు యూరియా వేయనని, యూరియా వేయకపోతే పురుగుమందు వాడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. యూరియా ఎంత కావాలంటే అంత ఇస్తామని, కానీ అది పంట చేలకు అరిష్టమని తెలిపారు. ప్రతిపక్షాలు యూరియా మీద పబ్బం గడపాలని చూస్తున్నాయని విమర్శలు గుప్పించారు. పామాయిల్, కొబ్బరికి డ్రోన్ అవసరం ఉండదని చెప్పుకొచ్చారు. చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా మిషన్లు కనిపెట్టాలని శాస్త్రవేత్తలను కోరారు. అన్ని దేశాల్లో మన దేశం నంబర్ వన్ అని, అన్ని రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్ర నంబర్ వన్‌గా ఉండాలనేదే తన ఆకాంక్షని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# జర్మనీ ఛాన్స్‌లర్‌తో ప్రధాని మోదీ భేటీ

## - ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు



**గుజరాత్ :** భారత పర్యటనకు వచ్చిన జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్‌తో సమావేశమయ్యారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. గుజరాత్ రాజధాని గాంధీనగర్??లో ఇరు దేశాధినేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. ఇందులో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్?, జాతీయ భద్రతా సలహా దారు అజిత్ డోభాల్, విదేశాంక కార్యదర్శి విక్రమ్? మిస్రీ పాల్గొన్నారు. వాణిజ్యం సహా పెట్టుబ డులు, శాస్త్ర, సాంకేతికం, విద్య, నైపుణ్యం, రక్షణ, భద్రత, పరిశోధన రంగాల్లో సంబంధాల బలోపే తంపై చర్చించారు.అంతకుముందు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. జర్మనీ ఛాన్స్‌లర్ ఫ్రెడ్రిక్ మెర్జ్‌తో కలిసి కైట్ ఫెస్టివల్‌ను మోదీ ఆరంభించారు. అనంతరం జర్మనీ ఛాన్స్‌లర్ ఫ్రెడ్రిక్ మెర్జ్‌తో కలిసి ప్రధాని మోదీ గాలిపటం ఎగురవేశారు. ప్రాంగణంలో సాంస్కృతిక ప్రదర్శనలను ఇరువురు నేతలు తిలకించారు. మెర్జ్‌తో కలిసి సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించిన ప్రధాని మోదీ మహాత్మ గాంధీకి నివాళులర్పించారు.

## రైల్వే బ్రిడ్జి కింద నీరు నిలవకుండా చర్యలు తీసుకున్న పోలంపల్లి సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి



**చేగుంట జనవరి 12 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం పొలంపల్లి గ్రామ శివారులో పొలంపల్లి నుండి రెడ్డిపల్లి వడ్డెర కాలనీ వరకు వెళ్లే రహదారిపై రైల్వే బ్రిడ్జి వద్ద వాటర్ నిలవడంతో ఇక్కడున్న రైతులకు వ్యవసాయ పొలాలకు వెళ్లడానికి ఇబ్బందులు తలెత్తడంతో గ్రామ సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామికి ఫిర్యాదు చేయడంతో స్పందించిన రాజ్యలక్ష్మి స్వామి స్వయంగా వారే బ్రిడ్జిలు పనులు చేపడుతున్నారు రైతులకు అండగా ఉంటామని సర్పంచ్ రాజలక్ష్మి స్వామి భరోసా కల్పించి గ్రామ వార్డు సభ్యులు గరిగే మంజుల యాదగిరి గ్రామ రైతులతో కలిసి పనులు చేస్తున్నారు

# ఇంద్రేశం మున్సిపాలిటీలో ఫోటో ఓటర్ల తుది జాబితా విడుదల

**- మున్సిపల్ కార్యాలయం, వార్డు ఆఫీసులలో అందుబాటులో జాబితాలు**

**- కమిషనర్ ఆధ్వర్యంలో ప్రచురణ కార్యక్రమం**



**పటాన్‌చెరు జనవరి 12: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది (ఫైనల్) జాబితాలను సోమవారం అధికారికంగా ప్రచురించారు. మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది.ప్రజల సమాచారం కోసం:వార్డుల వారీగా రూపొందించిన ఈ ఓటర్ల జాబితాలను స్థానిక మున్సిపల్ కార్యాలయం తో పాటు, ఆయా వార్డు ఆఫీసుల వద్ద ప్రజల సందర్శనార్థం అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. ఓటర్లు తమ పేర్లు, వివరాలను ఈ జాబితాల ద్వారా సరిచూసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కమిషనర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా జాబితాలను సిద్ధం చేశామని తెలిపారు. ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు ఉన్నా లేదా ఇతర వివరాల కోసం కార్యాలయ పనివేళల్లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సరిచూసుకోవాలని కోరారు.?ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఎన్నికల విభాగం అధికారులు మరియు సంబంధిత వార్డుల సిబ్బంది పాల్గొన్నారు.

# సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పటాన్ చెరు ముత్తంగి టోల్ గేటు సమీపంలో పెద్ద ఎత్తున గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

**- గంజాయి ముఠా మోస్ట్ వాంటెడ్ నిందితున్ని పటాన్ చెరు పోలీసులు అరెస్ట్ చేశారు**



**పటాన్ చెరు జనవరి :12 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పోలీస్ స్టేషన్ లో రామచంద్రాపురం ఏసీపీ శ్రీనివాస్ మీడియా సమావేశంలోఅబశ్రీశ్రీ వివరాలు వెల్లడించారు. ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతం నుండి మహారాష్ట్రకు అవుటర్ గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు మేడ్చల్ ఎస్ ఓ టీ, పటాన్ చెరు పోలీస్ సిబ్బంది సంయుక్తంగా ముత్తంగి ఓఆర్ఆర్ రింగ్ రోడ్ సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టారు. మహారాష్ట్రకు చెందిన కారు మొదటగా వస్తూ వెనక నుంచి డీసీఎం వ్యానులో గంజాయిని తరలిస్తుంటారన్నారు. ఈక్రమంలో డీసీఎంలో 92 కిలోల గంజాయి ఈ తనిఖీల్లో పట్టుబడిందన్నారు. రూ. 46 లక్షల విలువైన గంజాయిని, రూ. 11 వేల నగదును, హ్యుండాయ్ కారును, డీసీఎం, ఐదు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు గత సంవత్సరాలు గా ఆంధ్రా ఒరిస్సా సరిహద్దు నుండి గంజాయి సేకరించి మహారాష్ట్ర కు సరఫరా చేస్తున్నట్లు




వెల్లడించారు. మోస్ట్ వాంటెడ్ గంజాయి ముఠా గ్యాంగ్ లీడర్ గంగారం మారుతి చవాన్ తో పాటు మహేష్ రవీంద్ర వట్కర్, విజయ్ చవాన్ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. మారుతి చవాన్ పై గతంలో చాలా కేసులుఅబశ్రీశ్రీన్నాయన్నారు. సీఐ లు వినాయక రెడ్డి, రాజు, ఎస్ఓటీ మేడ్చల్ ఎస్ఐ లు రామ్ నారాయణ, విద్యాచరణ్, ఎస్ఓటీ సిబ్బంది నరేష్, శాంతకుమార్, దస్తప్ప, అజీముద్దీన్ తదితరులు ఉఅబశ్రీశ్రీన్నారు.

# క్రీడాకారులను సన్మానించిన ఎమ్మెల్యే

**- జాతీయ స్థాయి అండర్ 14 కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన తెలంగాణ జట్టు**





**పటాన్ చెరు జనవరి: 12 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 కబడ్డీ జూనియర్స్ పోటీలలో నాలుగో స్థానం సాధించిన తెలంగాణ జట్టుకు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పోటీలలో పాల్గొన్న జట్టు సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జట్టు జాతీయస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడం పట్ల అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి మెరుగైన ప్రదర్శనలతో జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావడం సంతోషకరమన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర జాతీయ క్రీడలకు కేంద్రంగా పటాన్చెరుని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్‌రెడ్డి,జట్టు మేనేజర్ గోపాల్, పృథ్వీరాజ్, పాల్గొన్నారు.

# విశ్వగురు స్వామి వివేకానంద

**దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడాయనలి**

**- ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి.. నీలం మధు ముదిరాజ్..**

**- చిట్కుల్ లో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు**






**పటాన్ చెరు జనవరి :12 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** దేశ జాతిని జాగృతం చేస్తూ, నేటి యువతే దేశ భవిష్యత్తుకు పునాది అని యువతలో స్ఫూర్తి నింపుతూ మన దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తంగా ఇనుమడించేలా చేసిన విశ్వగురువు స్వామి వివేకానంద అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని సోమవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో చిట్కుల్ ఎన్.ఎం.ఆర్ క్యాంపు కార్యాలయంలో వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ రామకృష్ణ పరమహంసకు ప్రియ శిష్యుడైన వివేకానంద దేశంలో హిందూ మతం పునరుజ్జీవనంలో ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. పాశ్చాత్య ప్రపంచానికి భారతీయ వేదాంతం, ఆధ్యాత్మికత, యోగా, తత్వాలను పరిచయం చేయడంలో కీలకపాత్ర పోషించి మన దేశ గొప్పతనాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పారని కొనియాడారు.భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్న విశ్వాసాన్ని బలంగా నమ్మి ఆత్మవిశ్వాసం, ధైర్యం, కార్యదక్షత కలిగిన పౌరులుగా తయారు చేశారన్నారు. నేటి పోటీ ప్రపంచంలో చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం ఎంత ముఖ్యమో ఆయన ఆనాడే గుర్తించి యువతకి బోధనలు చేశారని అన్నారు, ఆ మహనీయుడి జన్మదినాన్ని దేశ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామని, ఆయన స్ఫూర్తితో యువత ఒక లక్ష్యాన్ని ఎంచుకుని, క్రమశిక్షణతో, నిబద్ధతతో ముందుకు సాగితే విజయం తథ్యమని అభివర్ణించారు.ఆ మహనీయుడు అందించిన సందేశం నుంచి యువత స్ఫూర్తి పొంది తమ భవిష్యత్తు ని బంగారుమయం చేసుకోవడంతో పాటు దేశ అభివృద్ధికి చేయూతనందించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శబరిమల యాత్రకు సిద్ధమైన సత్యనారాయణ గురుస్వామి

**- రాఘవేంద్ర కాలనీ నల్లపోచమ్మ ఆలయంలో ఘనంగా ఇరుముడి కట్టు**

**- 30 ఏళ్లుగా నిరంతరాయంగా అయ్యప్ప మాలధారణ**

**- వెయ్యి మందికి పైగా భక్తులకు మహా అన్నదానం**



**అమీన్‌పూర్, జనవరి 12: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్థానిక శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో ప్రముఖ గురుస్వామి సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారణ కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి. గత 41 రోజులుగా అత్యంత నిష్ఠతో మాల ధరించి, నిత్య పూజలు నిర్వహించిన సత్యనారాయణ స్వామి, సోమవారం నల్లపోచమ్మ ఆలయంలో ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్రకు బయలుదేరారు.?సత్యనారాయణ గురుస్వామి గత 30 సంవత్సరాల నుండి ప్రతి ఏటా తప్పనిసరిగా అయ్యప్ప మాల ధరిస్తూ తన భక్తిని చాటుకుంటున్నారు. మూడు దశాబ్దాలుగా ఆయన కొనసాగిస్తున్న ఈ దీక్షాదక్షత పట్ల కాలనీ వాసులు మరియు ఇతర అయ్యప్ప స్వాములు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గురుస్వామి మార్గదర్శకత్వంలో అనేకమంది యువత ఆధ్యాత్మిక బాటలో పయనిస్తున్నారు. ?మహా అన్నదానం?ఇరుముడి కార్యక్రమం అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి సత్యనారాయణ మాట్లాడుతూ.. స్వామి వారి కృపతో ఈ ఏడాది కూడా విజయవంతంగా మాలధారణ పూర్తి చేశామని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 800 నుండి 1000 మంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు అలాగే స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా నా మీద ఉండాలని నా కంఠంలో ప్రాణమున్నంత వరకు స్వామివారి కొండకు రావడం జరుగుతుంది అలాగే నాతో పాటు ఎంతోమంది స్వాములను కూడా అయ్యప్ప స్వామి దర్శనానికి తీసుకపోవడం జరుగుతుంది ఆ స్వామివారి కృపతోటే ఈ యొక్క అదృష్టం స్వామి వారి మాల వేయడం అని ఆయన అన్నారు.?ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర కాలనీ వాసులు జనార్దన్ రెడ్డి, మల్లేష్, గోపి, ప్రసాద్ రావు, రాఘవేంద్ర కాలనీవాసులు,భక్తులు, అయ్యప్ప మాలధారులు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సత్యనారాయణ గురుస్వామికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# దక్షిణ భారత సైన్స్ ఫెయిర్ విజయవంతానికి సమన్వయంతో పనిచేయాలి: ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్

**- ఈ నెల 18 నుండి 23 వరకు కొల్లూరు గాడియం స్కూల్‌లో ప్రదర్శన**

**- ఆరు రాష్ట్రాల నుండి తరలిరానున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు**


**- ఏర్పాట్ల కోసం 22 ప్రత్యేక కమిటీల ఏర్పాటు**




**రామచంద్రాపురం జనవరి 12: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా వేదికగా ఈ నెల 18 నుంచి 23 వరకు నిర్వహించనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ --2026ను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలంగాణ ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని ఏర్పాట్లను సమీక్షించారు.రామచంద్రాపురం మండలం కొల్లూరులోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరగనున్న ఈ ప్రతిష్టాత్మక ప్రదర్శనకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ మరియు పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఇంతటి భారీ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు 22 ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.సమావేశంలో ఆయన కమిటీ సభ్యులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు:వసతి భోజనం: బయటి రాష్ట్రాల నుండి వచ్చే వారికి నాణ్యమైన భోజనం, వసతి సౌకర్యాలు కల్పించాలి.రవాణా భద్రత: రవాణాలో ఇబ్బందులు లేకుండా చూడాలని, పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని భద్రత కల్పించాలని సూచించారు.సదుపాయాలు: పారిశుధ్యం, వైద్యం, నిరంతర విద్యుత్ మరియు తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశిం చారు.రాష్ట్ర ప్రతిష్టకు మైలురాయిగా నిలిచే ఈ సైన్స్ ఫెయిర్‌లో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రతి కమిటీ తమకు కేటాయించిన బాధ్యతలను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని కోరారు. పాల్గొన్న అధికారులు: సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, నోడల్ అధికారి లింబాజీ, ఎంఈఓలు నాగేశ్వర్ నాయక్, విజయ్ కుమార్ మరియు వివిధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు..

# మూడవ రోజుకు చేరిన ‘కిష్టారెడ్డిపేట డివిజన్ణ సాధన దీక్షలు,రిలే, నిరాహార దీక్షలు

**- శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన అమీన్‌పూర్ మాజీ కౌన్సిలర్ చంద్రకళ గోపాల్ ముధిరాజ్**



**అమీన్‌పూర్ జనవరి : 12 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌తో అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఉధృతంగా కొనసాగుతున్నాయి. గ్రామంలో నిర్వహిస్తున్న ఈ దీక్షా శిబిరాన్ని అమీన్‌పూర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొల్లూరి చంద్రకళ గోపాల్ ముధిరాజ్ సందర్శించి, తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్థానిక ప్రజల సౌకర్యార్థం కిష్టారెడ్డిపేటను డివిజన్‌గా ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు సాగుతున్న ఈ పోరాటానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.?పాల్గొన్న ముఖ్య నేతలు:ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్, వివిధ గ్రామాలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అఖిలపక్ష బృందం సభ్యులు మరియు భారీ సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. నూతన డివిజన్ ఏర్పాటు చేసే వరకు ఈ పోరాటం ఆగదని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

# చేగుంట పట్టణంలో గాంధీ చౌరస్తా వద్ద స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**- మా నాన్నగారి జ్ఞాపకార్థం స్వామి వివేకానంద విగ్రహం చేగుంటలో పెడతా ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ**







**చేగుంట జనవరి 12 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు స్థానిక గాంధీ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంద్రుగు సతీష్ ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ విశ్రాంత ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పెన్నులు కంపెనీ చేశారు. వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద జనవరి 12 1963న కోల్ కత్త లో నరేంద్ర నాథ్ దత్తగా జన్మించారు. చిన్నప్పటి నుంచే చదువు సంగీతం వ్యాయామాలలో రాణించారు.ఉప సర్పంచ్ మొహమ్మద్ రఫీ మాట్లాడుతూ మా నాన్నగారి జ్ఞాపకార్థం వచ్చే సంవత్సరం స్వామి వివేకానంద జయంతి లోపు విగ్రహం చేగుంటలో పెడతానని, స్వామి వివేకానంద మనకు స్వాతంత్రం రాకముందు చిన్న వయసులో 1000 సంవత్సరాల చరిత్ర సృష్టించారు. యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద మనకు స్వాతంత్రం రాకముందు కాలినడక ప్రతి గ్రామానికి తిరిగి మనశీ స్వాతంత్రం సంపాదించుకోవాలని అవగాహన కల్పించిన వ్యక్తి స్వామి వివేకానంద, ప్రతి ఒక్క యువకుడు ఉక్కు కండలు కలిగి ఉండాలి మత్తు బానిస కాకూడదు అని చెడు అలవాట్లకు పోకూడదని ఆయన బోధించినాడు. ఆయన స్ఫూర్తి తెలుసుకుని యువకులు మంచి దారిలో నడవాలని మన భారతదేశ సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటిన వ్యక్తి మన భారతదేశ ఔన్నత్యాన్ని ముక్కు మీద వేలు వేసుకునేలా ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంద్రు గు సతీష్, ఉప సర్పంచ్ మహ్మద్ రఫీ, వార్డు సభ్యులు సాయిబాబా, రవి, వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది

# యువతకు ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద

**- ఏబీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు : సుంకరి సాయిలు**



**పాపన్నపేట,జనవరి,12, మెదక్ టుడే న్యూస్:** యువతకు ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద అని అభావిప రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుంకరి సాయిలు పేర్కొన్నారు. జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పాపన్నపేటలో స్వామి వివేకానంద చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇనుప కండరాలు,ఉక్కు నరాలు,వజ్ర కఠోర మేధస్సు గల యువత దేశ సంపదని వివేకనందుడు అన్నారని గుర్తు చేశారు. యువత ఆయన బాటలో నడవలన్నారు. వివేకానందుడి జయంతి నుండి నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వరకు ఈ యువజన దినోత్సవాలు జరుగుతాయన్నారు. భాజపా జిల్లా నాయకులు బికొండ రాములు తదితరులు ఉన్నారు.

# గ్రంథలయాలను సద్వినియోగం చేసుకోవాలి

**-మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**





**పాపన్నపేట,జనవరి,12, మెదక్ టుడే న్యూస్:** విద్యతోనే సమాజాభివృద్ధి అని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు అన్నారు. పొడ్చున్ పల్లి గ్రామంలో సోమవారం నూతన గ్రంథలయాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రంథలయంలోని పుస్తకాలను చదివి యువత ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,కిసాన్ సెల్ జిల్లా నాయకులు ప్రభాకర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ వెంకయ్య (ఏసు), గంగుల రజినీకాంత్ రెడ్డి,మాజీ సర్పంచ్ యాదయ్య తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎల్-3 లబ్ధిదారులకు ఊరట.. రూ.12 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదల..!

**మెదక్ టుడే న్యూస్** మున్సిపల్ ఎన్నిలకు ముందు ఓటర్లను ఆకర్షించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంటి నిర్మాణపు పనులు చేపట్టి వివిధ కారణాల వల్ల బిల్లులు ఆగిపోయిన ఎల్-3 కేటగిరీ లబ్ధిదారులకు తీపి కబురు చెప్పింది. సంబంధించిన బిల్లులను విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ల నుంచి నివేదికలు తెప్పించుకున్న అనంతరం అర్హులైన సుమారు 1,072 మంది లబ్ధిదారులకు సంబంధించిన రూ.12.17 కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేసినట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం తెలిపారు.ఇటీవల గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ ఎల్-3 కేటగిరీలోని లబ్ధిదారుల బిల్లుల చెల్లింపులఅంశాన్ని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఇంటిని నిర్మించుకుంటున్న లబ్దిదారుల్లో ఎల్-3 కేటగిరీలోని వారికి కొద్ది



కాలంగా బిల్లులు నిలిచిపోయాయి. ఇందిరమ్మ ఇండ్ల బిల్లు

చెల్లింపుల ప్రక్రియలో నిశిత పరిశీలనలో లబ్ధిదారులు ఆర్సీసి అద్దె ఇండ్లలో నివస్తుండడం, గతంలోని ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్దిపొంది ఉండడం.. వంటి కారణాల వల్ల బిల్లులను విడుదల చేయలేదు.ఈ అంశాన్ని పరిశీలించాలని పలువురు ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.దీంతో సొంత ఇంటి వసతి లేక ఆర్ సిసి ఇండ్లలో అద్దెకు ఉంటూ.. ప్రస్తుతం ఇండ్లు కట్టుకుంటున్న వారితోపాటు, పాత ఇందిరమ్మ పథకంలో బేస్‌మెంట్ పనుల వరకే లబ్ధి పొందన వారికి బిల్లులను విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ కేటగిరీలోని వారికి సంబంధించి ఆయా జిల్లా కలెక్టర్ల నుంచి సమగ్రమైన నివేదికలు తెప్పించారు. ఆ నివేదికలను అనుసరించి అర్హులైన 1072 మందికి బిల్లులను విడుదల చేస్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు.

# పోలవరం నల్లమల సాగర్ లింక్‌పై సుప్రీంకోర్టులో కీలక విచారణ

**ఢిల్లీ, జనవరి12 :** పోలవరం – నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరుగుతోంది. ఈ విచారణకు తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిహాజరయ్యారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీంలో తెలంగాణ సర్కార్ రిట్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సీజేఐ ధర్మాసనం సూచించింది. మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవాలని కూడా మార్గనిర్దేశం చేసింది. కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ వద్ద తెలంగాణ వాదనలు వినిపించుకోవచ్చనీ అభిప్రాయపడింది.ఎలాంటి అనుమతులు లేవు.అయితే.. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి మళ్లీ తమ వాదనలు వినిపిసానని గత విచారణ సందర్భంగా సీనియర్ కౌన్సిల్ అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేనందున ప్రాజెక్టు పనులు ఆపాలని తెలంగాణ సర్కార్‌కు తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్రం తరఫున సీనియర్ న్యాయవాది అబిషేక్ మను సింఘ్వీ మరోసారి వాదనలు వినిపిస్తున్నారు.గోదావరిపై ఏపీ ప్రాజెక్టు.పోలవరం ప్రాజెక్టు నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ లేదా నల్లమల సాగర్ జలాశయానికి లింక్ చేసేలా గోదావరిపై ఏపీ ప్రాజెక్టు



నిర్మిస్తోందంటూ రిట్ పిటిషన్‌లో తెలంగాణ పేర్కొంది. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని, ఆ పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథరిటీని ఆదేశించాలని అభ్యర్థించింది. కేంద్ర ప్రభుత్వం అనుమతించిన మేరకే పోలవరం ప్రాజెక్టు స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్టవిరుద్ధమని పిటీషన్‌లో పేర్కొంది. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమల సాగర్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సమంజసం కాదని చెప్పింది. ఈ ప్రాజెక్టుపై తదుపరి చర్యలు చేపట్టరాదంటూ జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జలసంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రిట్ పిటిషన్‌లో పేర్కొంది తెలంగాణ. అయితే.. వరద జలాలను మాత్రమే తాము వాడు కుంటున్నామని ఆంధ్రప్రదేశ్ బదులిచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా. బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించేం దుకు ఉద్దేశించిన ప్రాజెక్టును నిలిపివేయాలని తెలంగాణా సర్కార్ పిటిషన్‌లో ప్రస్తావించింది. గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా నల్లమల్ల సాగర్‌కు తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును ప్రతిపాదించిందని చెబుతోంది. ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని ఇదివరకే కేంద్ర జలశక్తి శాఖకు, జల వనరుల సంఘానికి లేఖ రాసింది. పోలవరం నల్లమల్ల సాగర్ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది తెలంగాణ. తమ ప్రయోజనాలకు నష్టం కలిగించే నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింకు ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరింది.

# సబర్మతి తీరాన పతంగి సందడి గాలిపటాలు ఎగురవేసిన మోదీ, జర్మన్ ఛాన్సలర్

గుజరాత్ సంస్కృతికి చిహ్నంగా నిలిచే అంతర్జాతీయ గాలిపటాల పండుగ అహ్మదాబాద్‌లోని సబర్మతి నదీ తీరంలో అట్టహాసంగా ప్రారంభమైంది. రంగురంగుల గాలిపటాలతో ఆకాశం ఒక అద్భుతమైన కాన్వాస్‌లా మారిపోయింది. ఈ వేడుకలకు భారత ప్రధాని నరేంద్ర మోదీతో పాటు జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ ఇద్దరు ప్రపంచ నేతలు చిన్నపిల్లల్లా ఉత్సాహంగా గాలిపటాలు ఎగురవేస్తూ సందడి చేయడం అక్కడికి వచ్చిన వారిని విశేషంగా ఆకట్టుకుంది.గాంధీజీకి నివాళులు.. ద్వైపాక్షిక చర్చలువేడుకల ప్రారంభానికి ముందు ప్రధాని మోదీ, ఛాన్సలర్ మెర్జ్ కలిసి చారిత్రక సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించారు. భారత స్వాతంత్ర్య పోరాటానికి కేంద్ర బిందువైన ఆశ్రమంలో మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రివర్‌ఫ్రంట్‌కు చేరుకున్న నేతలు, గాలిపటాల తయారీలో నిమగ్నమైన మహిళా కళాకారులతో ముచ్చటించారు. గాలిపటాల తయారీ వెనుక ఉన్న నైపుణ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాలపై గాంధీనగర్‌లో




కీలక సమావేశాలు కూడా జరగనున్నాయి.రికార్డు స్థాయిలో పర్యాటకులుఈ ఏడాది గాలిపటాల పండుగ సరికొత్త రికార్డులను సృష్టించబోతోంది. ప్రపంచవ్యాప్తంగా 50 దేశాల నుండి 135 మంది నిపుణులైన క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి వచ్చారు. అలాగే దేశం నలుమూలల నుండి వెయ్యి మందికి పైగా పతంగి ప్రేమికులు ఈ ఉత్సవంలో పాల్గొంటున్నారు. గతేడాది దాదాపు 3.8 లక్షల మంది సందర్శకులు రాగా, ఈసారి ఆ సంఖ్య 5 లక్షలు దాటుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్ణ గుర్తుగా ఎగురవేసిన ప్రత్యేక గాలిపటం ఈ వేడుకల్లో హైలైట్‌గా నిలిచింది.పర్యాటక రంగానికి కొత్త ఊపుఈ ఉత్సవాల ద్వారా గుజరాత్ పర్యాటక రంగం ప్రపంచస్థాయి గుర్తింపును పొందుతోంది. కేవలం అహ్మదాబాద్‌లోనే కాకుండా రాజ్ కోట్, సూరత్, స్టాట్యూ ఆఫ్ యూనిటీ వంటి పర్యాటక ప్రాంతాల్లో కూడా ఈ ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. దీనివల్ల రాష్ట్రంలోని చారిత్రక కట్టడాలు, సంస్కృతి ప్రపంచానికి పరిచయం అవుతున్నాయి. అంతర్జాతీయ నాయకుల రాకతో ఈ పండుగ ఖ్యాతి మరింత పెరిగింది. జనవరి 14వ తేదీ వరకు ఈ గాలిపటాల సందడి నిరంతరాయంగా కొనసాగనుంది.

# ప్రశాంత్ కిషోర్ పార్టీకి భోజ్‌పురి గాయకుడు రితేష్ పాండే రాజీనామా


**పాట్నా:** ప్రశాంత్ కిషోర్ జన్ సురాజ్ పార్టీకి భోజ్‌పురి గాయకుడు రితేష్ పాండే రాజీనామా చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఘోర ఓటమిని చవిచూసిన నెలరోజుల తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది. తన రాజీనామా నిర్ణయాన్ని సోషల్ మీడియాలో పాండే వెల్లడించారు. క్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకోవాలనుకోవడానికి కారణాన్ని కూడా ఆయన తెలియజేశారు.బాధ్యత కలిగిన భారతీయుడుగా తాను 'జన్ సురాజ్ణ పార్టీలో చేరానని, పూర్తి నిజాయితీతో ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొన్నానని, పార్టీకి ప్రతికూల ఫలితాలు వచ్చినప్పటికీ చింతించడం లేదని పాండే తెలిపారు. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన తనపై ప్రజలు ఎంతో ప్రేమ, ఆదరణ, గౌరవం కనబరిచారని, ఈ స్థాయికి తీసుకువచ్చారని అన్నారు. ఎప్పటిలాగే తాను ప్రజాసేవ కొనసాగిస్తానని చెప్పారు. క్రియాశీలక రాజకీయాల్లో ఉంటూ ఆ పని చేయడం చాలా



కష్టమని, ఆ కారణంగా తాను జన్ సురాజ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ఈరోజు రాజీనామా చేస్తున్నానని ఆ ట్వీట్‌లో తెలిపారు. తన ఆలోచనలను క్లుప్తంగా తెలియజేసేందుకు ప్రయత్నించా నని, ప్రజలు అర్థం చేసుకుంటారనే నమ్మకం తనకుందని అన్నారు.2025 జూలైలో పార్టీలో చేరికబిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు 2025 జూలైలో ప్రశాంత్ కిషోర్ సమక్షంలో జన్‌సురాజ్ పార్టీలో రితేష్ పాండే చేరారు. పార్టీ టిక్కెట్లుపై రోహ్‌టాస్ జిల్లా కర్గహార్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. అయితే జేడీయూ అభ్యర్థి విశిష్ట సింగ్ చేతిలో 35,6876 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

# బడ్జెట్‌లో గణాంకాల గారడీ వద్దు వాస్తవ పరిస్థితులు ప్రతిబింబించాలి

2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్?ను పార్లమెంట్?లో ప్రవేశపెట్టడానికి కేంద్రం సిద్ధమవుతున్న వేళ కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, గణాంకాల గారడీలతో సరిపెట్టుకుంటుండా, వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా బడ్జెట్?ను ప్రతిపాదించాలని ఆయన పేర్కొన్నారు. కేవలం జీడీపీ అంకెలు గొప్పగా చూపిస్తే సరిపోదన్నారు. క్షేత్రస్థాయిలో ఉపాధి కల్పన, సామాన్యుడి పొదుపు దారుణంగా పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జైరాం రమేశ్ 'ఎక్స్ణ వేదికగా స్పందించారు.ప్రభుత్వం ఇప్పటి వరకు కేవలం గణాంకాలతో ఆర్థిక వ్యవస్థ అంతా బాగుందనే భ్రమను కల్పిస్తోందని, ఈ బడ్జెట్‌తోనైనా ఆ అలాంటి ఆలోచనల నుంచి బయటకు రావాలని ఆయన సూచించారు. 2026–27 బడ్జెట్‌ను మరో ఇరవై రోజుల్లో పార్లమెంట్?లో ప్రవేశపెట్టనుందని, ఇదే సమయంలో 16వ ఆర్థిక సంఘం సిఫార్సులను ఈ బడ్జెట్ కచ్చితంగా ప్రతిబింబిస్తుందని రమేష్ పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్ల( 2026–27 నుంచి 2031–32) కాలానికి సంబంధించిన ఈ



సిఫార్సులు కేంద్ర–రాష్ట్రాల మధ్య పన్ను ఆదాయాల పంపిణీ, రాష్ట్రాల మధ్య ఆ నిధుల కేటాయింపుకు నిర్దేశిస్తాయన్నారు. ఇప్పటికే ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ బలవంతంగా తీసుకొచ్చిన 60:40 వ్యయ విధానంతో రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయన్నారు. ఇప్పుడు రాబోయే 16వ ఆర్థిక సంఘం కేటాయింపులు ఎలా ఉండబోతున్నాయని ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయని చెప్పుకొచ్చారు."16వ ఆర్థిక సంఘం తన నివేదికను 2025 నవంబర్ 17న సమర్పించింది. 2026–27 నుంచి 2031–32 వరకు పన్నుల వాటా ఎలా ఉండాలనేది అందులో ఉంటుంది. అయితే రాష్ట్రాలు ఇప్పటికే ఉపాధి హామీ పథకం నిధుల్లో కేంద్రం ఏకపక్షంగా తెచ్చిన 60:40 నిష్పత్తి నిబంధన రాష్ట్రాల మెడపై కత్తిలా మారింది. ఇప్పుడు పన్నుల వాటాలో ఇంకెం కోతలు పెడతారోనని రాష్ట్రాలు ఆందోళనలో ఉన్నాయి"– జైరాం రమేష్‌మూడు ప్రధాన సవాళ్లు ఇవేభారత ఆర్థిక వ్యవస్థను ప్రధానంగా మూడు సమస్యలు పట్టి పీడిస్తున్నాయని జైరాం రమేశ్ విశ్లేషించారు. "కార్పొరేట్ కంపెనీలకు పన్ను మినహాయింపులు ఇచ్చారు. అవి భారీగా లాభాలు గడిస్తున్నాయి. అయినా సరే, అవి తిరిగి కొత్త పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టడం లేదు. పెట్టుబడులు రాకపోతే కొత్త ఉద్యోగాలు ఎలా వస్తాయి? దేశంలో గృహ పొదుపు రేట్లు గణనీయంగా పడిపోయాయి. మధ్యతరగతి ప్రజల చేతిలో డబ్బు నిలవడం లేదు. ఇది దేశ పెట్టుబడి సామర్థ్యాన్ని దెబ్బతీస్తోంది. దేశంలో సంపద, ఆదాయం, వినియోగంలో అసమానతలు అంతకంతకూ లోతుగా మారుతున్నాయి. ధనికులు మరింత ధనికులుగా, పేదలు మరింత పేదలుగా మారుతున్నారు. ఈ అగాధాన్ని పూడ్చకపోతే ప్రమాదం తప్పదు" అని అన్నారు.


# కరూర్ తొక్కిసలాట ఘటన- సీబీఐ విచారణకు హాజరైన నటుడు విజయ్



**కరూర్ :** తొక్కిసలాట కేసులో టీవీకే అధినేత విజయ్ సీబీఐ విచారణకు హాజరయ్యారు. సోమవారం ఉదయం చెన్నై నుంచి ఢిల్లీకి ప్రత్యేక విమానంలో వచ్చిన ఆయన, నేరుగా సీబీఐ కేంద్ర కార్యాలయానికి వెళ్లారు. ఈ కేసులో ఇప్పటికే టీవీకే చెందిన అఫీస్ బేరర్లను విచారించిన కేంద్ర దర్యాప్తు సంస్థ తాజాగా విజయ్‌ను విచారణకు హాజరుకావాలని ఆదేశించింది.టీవీకే అధినేతను ప్రశ్నించిన అనంతరం సీబీఐ, న్యాయస్థానంలో ఛార్జిషీటు దాఖలు చేయనుందని తెలిసింది. కరూర్ తొక్కిసలాట ఘటనపై దర్యాప్తు చేపట్టేందుకు తమిళనాడు ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. అయితే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ దర్యాప్తు చేపట్టింది. గతేడాది టీవీకే అధినేత విజయ్ తమిళనాడులో కరూర్‌లో నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాట జరిగి 41 మంది మృతిచెందగా, 60 మందికిపైగా గాయపడ్డారు.

# అల్లర్లతో అట్టుడుకుతున్న ఇరాన్ 500 మందికిపైగా మృతి

**ఇరాన్ :** అట్టుడుకుతున్నది. ఆ దేశ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ నేతృత్వంలోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు కొనసాగుతున్నాయి. అదే సమయంలో నిరసనలపై ఆ దేశం ఉక్కుపాదం మోపుతోంది. సైన్యం కాల్పుల్లో వందలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు.తాజా సమాచారం ప్రకారం.. ఈ ఆందోళనల్లో మృతుల సంఖ్య 500 దాటింది. దాదాపు 530



మంది ప్రాణాలు కోల్పోయినట్లు అమెరికాకు చెందిన మానవ హక్కుల సంఘం తెలిపింది. దాదాపు 490 మంది నిరసనకారులు కాగా, 48 మంది భద్రతా సిబ్బంది మరణించినట్లు సమాచారం. రెండు వారాల్లో దాదాపు 10,600 మందికి పైగా అరెస్ట్ అయినట్లు పేర్కొంది. ఇరాన్ దవాఖానలు శవాల కుప్పలతో నిండిపోయినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. టెహ్రాన్ సహా దేశవ్యాప్తంగా దవాఖానల్లో శవాలు ఒకదానిపై మరొకటి పడి ఉన్నాయని, రోగులతో వార్డులు కిటకిటలాడు తున్నాయని మెడికల్ వర్కర్స్ తెలిపారు.మరోవైపు ఇరాన్‌లో తాజా పరిస్థితులపై అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఖమేనీ ప్రభుత్వానికి తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్‌పై సైనిక చర్య అవకాశాల్ని అమెరికా తీవ్రంగా పరిగణిస్తోంది. ఆందోళనకారులకు ఏమైనా జరిగితే తాము రంగంలోకి దిగుతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదే పదే హెచ్చరిస్తున్నారు. దీంతో ఇరాన్ సైతం అమెరికాకు కీలక హెచ్చరికలు చేసింది. సైనిక చైర్య బెదిరింపులు చేస్తే అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటామని టెహ్రాన్ బెదిరింపులకు పాల్పడింది.

# బెంగళూరు-విజయవాడ హైవే నాలుగు గిన్నీస్ రికార్డులు



**బెంగళూరు :** బెంగళూరు–విజయవాడ రహదారి నిర్మాణంలో రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ కాంట్రాక్ట్ సంస్థ 4 గిన్నిస్ రికార్డులు నెలకొల్పింది. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సోమవారం వర్చువల్‌గా ఆ సంస్థ యాజమాన్యానికి ధ్రువీకరణ పత్రాలను అందించారు. అద్భుతమైన రికార్డు నెలకొల్పినందుకు రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్‌ను ఇరువురూ అభినందించారుఈ నెల ఆరో తేదీన సత్యసాయి పుట్టపర్తి జిల్లా బొంతలపల్లి సమీపంలో 28.89 కిలో మీటర్ల పొడవైన రహదారిని కేవలం 24 గంటల్లో పూర్తి చేసి తొలి రికార్డు సాధించింది. అలాగే 24 గంటల్లో అత్యధికంగా 10,655 టన్నుల బిటుమినస్ కాంక్రీట్‌ను విరామం లేకుండా వేసి రెండో రికార్డు సాధించింది. ఇక, ఈ నెల 11వ తేదీ వరకు 57,500 టన్నుల బిటుమినస్ కాంక్రీట్‌ను నిర్విరామంగా వేసి మూడో రికార్డు దక్కించుకుంది. అలాగే మొత్తం 156 లేన్ కిలోమీటర్ల పొడవైన రహదారి (26 కి.మీ. మేర 6 వరుసలు)ని నిర్విరామంగా వేసి నాలుగో రికార్డు సాధించింది.ఇంత ప్రత్యేకమైన ఘనత సాధించినందుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఏపీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలియజేశారు . మన ఇంజినీర్లు, అధికారులు అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు, ఈ ఘనత సాధించడంలో కృషి చేసిన ప్రతిఒక్కరికీ అభినందనలని గడ్కరీ పేర్కొన్నారు. అలాగే నూతన సాంకేతికతతో తక్కువ సమయంలో రహదారుల నిర్మాణం వేగంగా పూర్తిచేశారని, నాణ్యత విషయంలో రాజీ లేకుండా రోడ్ల నిర్మాణం జరుగుతోందని కొనియాడారు.

# ఇంటర్నేషనల్ స్కూల్‌లో బంగ్లాదేశ్ జెండా బజరంగ్ దళ్ హెచ్చరిక

ఒక ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన జెండాల్లో బంగ్లాదేశ్ జెండా కూడా ఉన్నది. ఆ దేశంలో హిందువులపై జరుగుతున్న హత్యలపై భారత్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన బంగ్లాదేశ్ జెండాపై బజరంగ్ దళ్ తీవ్రంగా హెచ్చరించింది. మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లాలో ఈ



సంఘటన జరిగింది. నలసోపారాలోని ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్ గోడపై పలు దేశాల జెండాలున్నాయి. ఇందులో బంగ్లాదేశ్ జెండా కూడా ఉన్నది.కాగా, భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు క్షీణించాయి. ఆ దేశంలోని మైనారిటీలైన హిందువుల హత్యలపై భారత్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో నలసోపారాలోని ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో బంగ్లాదేశ్ జెండా కనిపించడంపై బజరంగ్ దళ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ జెండాను తొలగించేందుకు పోలీసులతో కలిసి బజరంగ్ దళ్ సభ్యులు ఆ ఇంటర్నేషనల్ స్కూల్‌కు వెళ్లారు.

**printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..**